క్లుప్తంగా

విజయఢంకా మోగిద్దాం



నాయుడుపేట: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగిద్దామంటూ నాయుడుపేట మున్సిపాలిటీలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు వినూత్న ప్రచారం చేశారు. బుధవారం భరత్‌నగర్, 2వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కౌన్సిలర్ పాలేటి నాగార్జున, రవి శర్మ, గుంటూరు హజరత్, పొదార్తి సుబ్రమణ్యంరెడ్డి, చల్లా శ్రీధర్‌రెడ్డి, షేక్ జలీల్, పాల్గొన్నారు.

రీసర్వేతో సమస్యలకు చెక్

చిల్లకూరు: భూ రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్ తెలిపారు. మండలంలోని పెంటపాడు, ఇప్పగుంట రెవెన్యూ పరిధిలో హద్దు రాళ్ల ఏర్పాటును బుధవారం ఆయన పరిశీలించారు. సర్వే డీఈ హరోహర, సర్వేయర్ మల్లికార్జున్, ఆర్ఐ రమ్యస్వాతి పాల్గొన్నారు.

వైభవం.. రథోత్సవం



కోట: గూడలి సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు సమీప గ్రామాల నుంచి భక్తులు విచ్చేశారు. శ్రీకామాక్షీదేవి సంగమేశ్వరుని ఉత్సవమూర్తులకు విశేషాలంకరణ చేసి రథంలో కొలువుదీర్చి ఊరేగించారు. భక్తిశ్రద్ధలతో భక్తులు స్వామివారి రథాన్ని లాగి తరించారు. రుద్రాభిషేకం, రుద్రహోమం, లఘు పూర్ణాహుతి, కుంకుమార్చనలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మాలేపాటి భాస్కర్, దేవాదాయశాఖ ఈఓ శశాంక్ పాల్గొన్నారు.

సచివాలయ నిర్మాణం ప్రారంభం

కలువాయి: మండలంలోని చినగోపవరంలో సచివాలయ భవన నిర్మాణం పనులను బుధవారం ప్రారంభించారు. భూమిపూజ కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పి.పెంచలనరసారెడ్డి, సర్పంచ్ ఓబులమ్మ, ఉపసర్పంచ్ వెంకటరత్నారెడ్డి, నాయకులు గంగవరపు రమణారెడ్డి, బోయిళ్ల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఈద్గాలో పారిశుద్ధ్య పనులు

గూడూరు: నమాజ్ కట్టలోని ఈద్గా మైదానంలో మున్సిపల్ సిబ్బంది బుధవారం పారిశుద్ధ్య నిర్వహణ పనులు ముమ్మరంగా చేపట్టారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెంగల్‌రాయుడు మున్సిపల్ సిబ్బందితో ఆ ప్రాంతంలోని మొక్కలను తొలగించడంతోపాటు చెత్తా చెదారం తొలగింపు చర్యలు తీసుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేందుకు అనువుగా చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.

శేషుడిపై శ్రీమహావిష్ణువు



సైదాపురం: శ్రీమహావిష్ణువు ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారిని శేషవాహనంపై ఊరేగించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ధ్వజారోహణం కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

సద్వినియోగం చేసుకోవాలి

సైదాపురం: సచివాలయాల్లో ప్రభుత్వం అందించే సేవలు ప్రజలు సద్వియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని చాగణం, కొమ్మిపాడు సచివాలయాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం చాగణం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నాడు–నేడు పనులను పరిశీలించారు.

బహుమతుల ప్రదానం

దొరవారిసత్రం: మావిళ్లపాడు పరిధిలోని ఆదర్శ పాఠశాలలో కమ్యూనిటీ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మూడు రోజులుగా విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా చివరి రోజైన బుధవారం విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్ట్‌లు తయారు చేశారు. మావిళ్లపాడు ఆదర్శపాఠశాల విద్యార్థులు తయారు చేసిన అలర్ట్ డిటెక్షన్ అండ్ ఇంజిన్ లాకింగ్ ప్రాజెక్ట్ ప్రథమ బహుమతి దక్కించుకోగా, సూళ్లూరుపేట నారాయణ పాఠశాల విద్యార్థులు చేసిన ఫ్లాడ్స్ అలెర్ట్ ప్రాజెక్ట్‌కు రెండో బహుమతి, తల్లంపాడు జెడ్పీ విద్యార్థులు రూపొందించిన రెయిన్ అలెర్ట్ ప్రాజెక్ట్‌కు మూడో బహుమతి దక్కింది. ఎంఈఓ మస్తానయ్య, ప్రిన్సిపల్ సుమలత పాల్గొన్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి..

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు స్వర్ణముఖి నదిలో చేపలు పట్టేందుకు వెళ్లి విద్యుత్ వైర్లు తగిలి కుమార్(40) అనే వ్యక్తి మృతి చెందాడు. శ్రీకాళహస్తి పట్టణం పానగల్ ప్రాంతానికి చెందిన ఐదుగురు చిల్లకూరు వద్ద స్వర్ణముఖినదిలో చేపలు పట్టేందుకు మంగళవారం రాత్రి వెళ్లారు. అర్ధరాత్రి చేపలు వేట ముగించుకుని తిరిగి నది నుంచి గట్టుపైకి వెళ్లే క్రమంలో కుమార్ అనే వ్యక్తి విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ కృష్ణారెడ్డి సంఘటన స్థలానికి వెళ్లారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే

గూడూరు: ఎన్నికల మేనిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథంగా భావించి, హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. పట్టణంలోని రాణిపేటలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని గురించి లబ్ధిదారులకు వివరించి, ఇళ్లకు స్టిక్కర్లను అంటించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ద్వారా ప్రజలతో మమేకమయ్యారన్నారు. వారు పడుతున్న కష్టాలను కళ్లారా చూశారన్నారు. ఈ క్రమంలోనే ఆయన రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టోను తయారు చేసి, హామీలన్నింటినీ నెరవేర్చారన్నారు. మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. అలాగే బాబు తన హయాంలో ఇచ్చిన 600 హామీల్లో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మోసం చేశారని విమర్శించారు. వైఎస్సార్ సీపీలో గెలిచిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, వారికి మంత్రి పదవులిచ్చిన అప్రజాస్వామికుడు చంద్రబాబు ఆరోపించారు. బాబు హయాంలో జన్మభూమి కమిటీలతో పచ్చ చొక్కాల వారికే పథకాలన్నీ ఇచ్చారన్నారు. కానీ మనందరి ప్రభుత్వ హయాంలో మాత్రం కేవలం అర్హతే కొలమానంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేశారని, ఆ ఘనత ఒక జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆ సంక్షేమ పథకాలన్నీ తిరిగి అమలు కావాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షురాలు మాధవీరెడ్డి, పార్టీ పట్టణ, చిల్లకూరు అధ్యక్షులు బీ శ్రీనివాసులు, ఏ పరంధామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, ఎం చంద్రమోహన్ రెడ్డి, అల్తాఫ్ పాల్గొన్నారు.

సీఎం జగన్నకు అపూర్వ ఆదరణ

నాయుడుపేటటౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు అపూర్వంగా ఆదరిస్తున్నారని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని తుమ్మూరులో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. అర్బన్, రూరల్ జేసీఎస్ కన్వీనర్లు చదలవాడ కుమార్, ఒట్టురు కిషోర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎంపీపీ కురుగొండ ధలనలక్ష్మి ఆధ్వర్యంలోనూ జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు.



రాణిపేటలో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరులో..

గూడూరు: పట్టణంలోని 19వ సచివాలయ పరిధిలో కన్వీనర్ వినీష్ యాదవ్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి, స్టిక్కర్లు అంటించారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య ఆధ్వర్యంలో మండలంలోని బల్లవోలులో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ మండల కన్వీనర్ వెదనపర్తి మనోజ్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దువ్వూరు చంద్రారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: సచివాలయ కన్వీనర్, సర్పంచ్ యల్లా సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కరబల్లవోలులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముమ్మడి రామయ్య, పరంధామరెడ్డి, నూర్ బాషా, అరుణ, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: ఆరో వార్డు కౌన్సిలర్ ముత్తుకూరు లక్ష్మమ్మ ఆధ్వర్యంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు వెంకటేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి: పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ ఎస్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలోని అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములు తమ ఇళ్లకు, సెల్‌ఫోన్లకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో కూడిన స్టిక్కర్లను స్వచ్ఛందంగా అతికించుకుంటున్నారని తెలిపారు.

బాలయపల్లిలో..

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తాళ్లూరు వెంకటప్రసాద్ సారథ్యంలో మండలంలో మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం బాలాయపల్లి మండలంలోని పెరిమిడి, కా ట్రగుంట, పిగిలాం, పిగిలాం కొత్తపాళెం, కామకూరు, కాలగంధ, జయంపు, మన్నూరు గ్రామాల్లో ఆయా సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

కోటలో..

కోట: మండలంలోని చెందోడు సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిప్రసాద్‌రెడ్డి, శివారెడ్డి, మురళీరెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

వెంకటగిరి రూరల్‌లో..

వెంకటగిరిరూరల్: మండలంలో జరుగుతున్న మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమాలను వేగవంతంగా చేయాలని జేసీఎస్ మండల కన్వీనర్ ములవాయిల వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని పాపమాంగపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని, సచివాలయం కన్వీనర్లు రాజారెడ్డి, గృహసారథులకు అవగాహన కల్పించారు. పారవోలులో సచివాలయం కన్వీనర్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.






నాయుడుపేటటౌన్: తుమ్మూరులో.. మోహన్‌రెడ్డి, గూడూరులో.. వినీష్, చిల్లకూరు: కరపత్రాలు పంపిణీ చేస్తున్న మన్నెం శీనయ్య, ఓజిలి: కర్రబల్లవోలులో.. యల్లా సురేష్‌రెడ్డి






సూళ్లూరుపేటలో.. కౌన్సిలర్ ముత్తుకూరు లక్ష్మమ్మ, వెంకటగిరిలో.. కౌన్సిలర్ గోపాలకృష్ణ, చెందోదులో..పాల్గొన్న నాయకులు, పాపమాంబపురంలో.. కన్వీనర్లు, గృహసారథులు

జగనన్నే మా భవిష్యత్‌కు మద్దతు మెండు

చిట్టమూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి మెండుగా మద్దతు లభిస్తుందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. బుధవారం అరవపాళెంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు పెళ్లూరు కరుణాకర్ రెడ్డి, మేరిగల మధుయాదవ్, వంకా చెంచయ్య, గజేంద్రరెడ్డి, షేక్ రెహ్మాన్, ఆళ మధు, జేసీఎస్ కన్వీనర్ చేరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పాటిమిట్టకు చెందిన వైఎస్సార్ సీపీ నేత పోచారెడ్డి సుకుమార్ రెడ్డిని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పరామర్శించారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కంటైనర్

దొరవారిసత్రం : నెలబల్లి సమీపంలో జాతీయ రహదారిపై అదుపు తప్పిన కంటైనర్ పొలాల్లోకి దూసుకువెళ్లింది. ఈఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఈప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. హైదరాబాద్ నుంచి చెన్నైకి కంటైనర్ వెళుతోంది. డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో అదుపుతప్పి పొలాల్లో దూసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ఈప్రమాదంపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

సర్టిఫికెట్ల పంపిణీ

సూళ్లూరుపేట రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ కన్నంబాకం రవికుమార్ చేతుల మీదుగా ఈ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

పోస్టాఫీసులో మహిళా సమన్ సేవింగ్స్ పథకం

గూడూరు: వయస్సుతో నిమిత్త లేకుండా మహిళా సమన్ సేవింగ్స్ పథకాన్ని తపాలా శాఖ తీసుకొచ్చిందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని కరణాల వీధిలోని ఆమె నివాసంలో బుధవారం తపాలా శాఖ పబ్లిక్ రిలేషన్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ నాయక్, తదితరులతో కలసి మహిళా సమన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకంపై చర్చించారు. ఆమె మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా మార్చి 31వ తేదీన తపాలా శాఖ మహిళా సమన్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. తపాలా శాఖ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కార్తీక్ పాల్గొన్నారు.



కరపత్రం చూపుతున్న దేవసేనమ్మ

మర్యాదపూర్వకంగా...

వెంకటగిరి: వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని బుధవారం ఆయన నివాసంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షురాలు బుర్రా మాధవీరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నేదురుమల్లికి ఆమె శాలువ కప్పి సత్కరించారు.



నేదురుమల్లిని సత్కరిస్తున్న మాధవీరెడ్డి

గోశాలకు 'లార్జ్ అనిమల్ లిఫ్టర్' విరాళం

కాణిపాకం (యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి గోశాలకు 'లార్జ్ అనిమల్ లిఫ్టర్' విరాళంగా అందింది. తిరుపతిజిల్లా గూడూరుకు చెందిన అనురాధ 30 మంది బృందంతో ఆలయంలో సేవలు చేసేందుకు వచ్చారు. గోశాలలో అనారోగ్యంతో లేవలేక ఇబ్బందులు పడుతున్న పశువులను లేపడానికి బుధవారం ఆమె తమ బృందంతో కలిసి లార్జ్ అనిమల్ లిఫ్టర్‌ను విరాళంగా ఇవ్వడంతోపాటు గోశాల సిబ్బందికి ఉచితంగా దుస్తులు అందజేశారు. ఏఈఓ ఎస్వీ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి తదితరులు పాల్గొన్నారు.



లిఫ్టర్‌ను అందజేస్తున్న గూడూరు భక్తుల బృందం

సంప్రదాయాలను మరిచిపోవద్దు

గూడూరు: జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించడం మన సంప్రదాయమని, ఆ సంప్రదాయాన్ని మనం మరిచిపోకూడదని సాయి సత్సంగ నిలయ నిర్వాహకులు కోట సునీల్‌కుమార్ సూచించారు. పట్టణంలోని పూలతోట గిరిజనకాలనీలో ఉన్న సరస్వతీ శిశు మందిరంలో బుధవారం మాతాపితృ వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారి తల్లిదండ్రుల పాదాలను కడిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను చిన్నవయస్సు నుంచే వారిలో నింపేందుకే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం రంగనాయకులు మాట్లాడుతూ మన పూర్వీకుల నుంచి ఈ సంప్రదాయం వస్తోందన్నారు. మల్లెమాల మురళీరెడ్డి, రమణయ్య, రవిచంద్ర, ఏఓ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.



మాతా వందనం కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు

21 కేజీల గంజాయి స్వాధీనం

– 12 మంది అరెస్టు

గూడూరు: పట్టణంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న 12 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 21 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం గూడూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, ఎస్ఈబీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జానకీరామ్‌తో కలసి ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ రాజేందర్ వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ క్రమంలోనే బుధవారం డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఒకటో పట్టణ సీఐ హజరత్‌బాబు సిబ్బందితోపాటు, ఎస్ఈబీ అధికారులు పట్టణంలో దాడులు చేశారని తెలిపారు. ఈ దాడుల్లో గంజాయి అక్రమంగా తరలిస్తున్న 12 మందిని అరెస్టు చేసి. 21 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే గత రెండు రోజుల క్రితమే నెల్లూరుకు చెందిన ముగ్గురు వ్యక్తులు 26 కిలోల గంజాయిని విక్రయిస్తుండగా, ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ

పేదల బతుకుల్లో పెనుమార్పు



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల బతుకుల్లో పెనుమార్పు వచ్చిందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం కిలివేటి మాంబట్టు పంచాయతీ లోని పెద్ద మాంబట్టు, చిన్న మాంబట్టు, ఎస్ఎంకండ్రిగ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పర్యటించారు. తొలుత పెద్ద మాంబట్టు దళితవాడలో నిర్మించిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ పేదలు నాడు అధిక వడ్డీలకు అప్పు తెచ్చుకుని జీవితాంతం వడ్డీలు కట్టే పరిస్థితి నుంచి నేడు ఇతరులకు సాయం చేసేంత మార్పు వచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. కాదలూరులో పుట్టిన తనకు ఇక్కడి వారితో సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. మాంబట్టులో వైఎస్సార్‌సీపీ నాయకులు పామల రాజయ్య, చిల్లకూరు హరనాథరెడ్డిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే రఘురెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ సుందర్‌రెడ్డి, సర్పంచ్ రమణయ్య, ఎంపీటీసీ సభ్యులు శ్రీపతి, నాయకులు మునిరత్నంరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నందారెడ్డి, పురుషోత్తం, శ్రీనివాసులు, నరేందర్‌రెడ్డి, భాస్కర్, తిరుమల, గురుస్వామి, మునిరత్నం, చిన్నయ్య, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగంలోకి టీటీడీ అతిథి గృహాలు

రాపూరు: పెంచలకోనలో టీటీడీ నిధులతో నిర్మించిన 32 అతిథి గృహాలు వినియోగంలోకి తీసుకువచ్చేలా కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మద్దెలమడుగు తెలుగుగంగ అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డితో చర్చించి బ్రహ్మోత్సవాల్లోపు వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతానన్నారు.



శ్రీవారిని దర్శించుకుని వెలుపలకు వస్తున్న నేదురుమల్లి, మేరిగ

శ్రీవారి సేవలో నేదురుమల్లి, మేరిగ

పెనుశిల లక్ష్మీనరసింహాస్వామివారిని బుధవారం నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మేరిగ మురళీధర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేంకటేశ్వరపురంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, నాయకులు పాపకన్ను మధురెడ్డి, దయాకర్‌రెడ్డి, శశిరెడ్డి, నరసింహారెడ్డి, విజయ్, కలపాటి మధుసూదన్‌రెడ్డి, వరబాబు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

రాపూరు షాదీమందిర్‌లో నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ నేదురుమల్లి రామ్‌కుమమార్‌రెడ్డి, మేరిగ మురళీధర్‌లు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పరిరక్షణతోనే మానవ మనుగడ

దొరవారిసత్రం: జీవ వైవిధ్య పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని జీవ వైవిధ్యం నిపుణులు భూపేష్ గుప్త అన్నారు. నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో బుధవారం సూళ్లూరుపేట సబ్ డివిజన్ డీఎఫ్ఓ శామ్యూల్ ఆధ్వర్యంలో స్థానిక వన్యప్రాణి విభాగం అధికారులు నేలపట్టు, పులికాట్ సిబ్బందికి నేచర్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాండిచ్చేరి నుంచి విచ్చేసిన జీవ వైవిధ్యం నిపుణులు భూపేష్ గుప్త జీవ వైవిధ్యం, జంతువులు, పక్షుల సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతిలోని ప్రతి జంతువు, పక్షులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డీఎఫ్ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి, ప్రకృతిలోని జంతువులు, పక్షులు, జీవరాసులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. హైదరాబాద్ నుంచి విచ్చేసిన స్నేక్ సొసైటీ సభ్యులు పాములను రక్షించడంతో పంటలకు, మనుషులకు పలు ప్రయోజనాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్లు వరప్రసాద్, నరసింహారావు, ఎఫ్ఎస్ఓ బాలయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీవ వైవిధ్య నిపుణులు భూపేష్ గుప్త